
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



పార్వతీపురం మన్యం

జిల్లా వార్తలు

మంగళవారం 20 ఫిబ్రవరి 2024


పీహెచ్‌సీలకు అత్యవసర పరికరాలు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 19 : జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన అత్యవసర పరికరాలు, పరీక్షల నిర్వహణ సామగ్రిని మంజూరు చేశారు. ఈ మేరకు సోమవారం గరుగుబిల్లితో పాటు వివిధ ప్రాంతాల్లో పీహెచ్‌సీలకు ప్రత్యేక వాహనాలపై వాటిని తరలించారు. సికిల్ సెల్ పరీక్షలు, హెచ్‌బీ కిట్లు, స్ట్రిక్స్, వీల్ చైర్లతో పాటు వివిధ సామగ్రి అందించినట్లు వైద్యాధికారులు కేకే సాగర్ వర్మ, సంతోష్‌కుమార్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆరోగ్య కేంద్రం పరిధిలోని రోగులకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు చేపడతామన్నారు. వారి వెంట ఫార్మాసిస్టు మృత్యుంజయరావు, వైద్య సిబ్బంది ఉన్నారు.

టీడీపీలో సమరోత్సాహం

- లోకేశ్ శంఖారావం యాత్రతో జిల్లాలో శ్రేణులకు కొత్త జవసత్వాలు
- సూపర్-6ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కంకణం
- కొత్త చేరికలతో మరింత బలం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం యాత్రతో టీడీపీ జిల్లా శ్రేణులకు కొత్త జవసత్వాలు వచ్చాయి. ఇక సమరోత్సాహంతో ముందుకు దూకాలని భావిస్తున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు చంద్రబాబు ప్రకటించిన సూపర్-6ను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కంకణం కట్టుకున్నారు. మరోవైపు రోజురోజుకూ టీడీపీలోకి వలసలు పెరుగుతున్నాయి. వైసీపీలోని కీలక నాయకులు తమ అనుచరులతో తెలుగుదేశంలో చేరుతున్నారు. అందరూ కలిసి ఐక్యంగా ఎన్నికల రణాన్ని ఎదుర్కోవాలన్న ఉత్సుకత కనిపిస్తోంది.



(పార్వతీపురం-ఆంధ్రజ్యోతి)

విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగిన యువగళం సభ రాష్ట్రస్థాయిలో చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఆ సభకు వచ్చిన ప్రజలను చూసి ప్రతిపక్షం వెన్నులో వణుకుపుట్టింది. అప్పటి నుంచి టీడీపీ శ్రేణుల్లో మొదలైన సమరోత్సాహానికి తాజాగా ముగిసిన శంఖారావం సభలు మరింత బలాన్ని ఇచ్చాయి. ఇక దూసుకెళ్లాలన్న ఉత్సుకతను ప్రోది చేశాయి. ఈనెల 13, 14 తేదీల్లో జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల్లో శంఖారావం బహిరంగ సభలను లోకేశ్ చేపట్టారు. ప్రభుత్వ ప్రజా వ్యతి రేక విధానాలను ఎండగట్టడంతో పాటు స్థానిక ఎమ్మెల్యేల దందా లపై ధ్వజమెత్తారు. అధికారం లోకి వచ్చిన వెంటనే వైసీపీ ఎమ్మెల్యేలు చేసిన అరాచకాలపైనా.. దోపిడీలపైనా చర్యలు తీసుకుంటామని గట్టిగా చాటా రు. అదే విధంగా టీడీపీ ప్రభుత్వం వస్తే ప్రజలకు అందించే సూపర్-6 హామీలను ప్రతి సభలోనూ వివరించారు. టీడీపీ, జనసేన ఉమ్మడిగా రూపొందించిన ఈ హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఆలోచింపజేస్తున్న సూపర్-6 హామీలు

- టీడీపీ-జనసేన ప్రకటించిన సూపర్-6 పథకాలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. ఐదేళ్లలో 20లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించారు. ఈ హామీ నిరుద్యోగులను అమితంగా ఆకర్షిస్తోంది. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ చేపట్టకపోవడంతో ఆ వర్గమంతా తీవ్ర నిరాశతో ఉంది. కాగా అందరికీ ఉద్యోగ అవకాశాలు దక్కని పక్షంలో నిరుద్యోగులుగా ఉన్న ప్రతి ఒక్కరికీ నెలకు రూ.3వేలు భృతి అందిస్తామని ప్రకటించారు. ఈ హామీని గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసింది.
- అమ్మఒడి పథకాన్ని మరింతగా విస్తరిస్తామని ప్రకటించారు. ఈ పథకంలో ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు చొప్పున ముగ్గురు పిల్లలు చదివితే రూ.45వేలు అందిస్తామని పేర్కొంది.
- ప్రతి కుటుంబానికీ ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని ప్రకటించారు.
- మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కూడా మహిళల్లో చర్చనీయాంశం అవుతోంది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలను భారీగా పెంచింది. ఇలాంటి తరుణంలో ఉచిత ప్రయాణం అందరినీ ఆకట్టుకుంటోంది.
- రైతులను ఆదుకునేందుకు వీలుగా ఏటా రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు.
- 18నుంచి 59 ఏళ్ల మధ్య మహిళలకు ప్రతి నెలా రూ.1500 చొప్పున అందించనున్నట్లు ప్రకటించారు. అంటే ఏడాదికి రూ.18వేలు ఇస్తామని పేర్కొన్నారు.



ఈ విధంగా సూపర్-6 పథకాలను టీడీపీ ప్రకటించింది. వీటిని ప్రతి కుటుంబానికీ వివరించాలని టీడీపీ శ్రేణులకు లోకేశ్ దిశానిర్దేశం చేశారు.

పాలకొండలో ప్రారంభమై..

ఈనెల 13 నుంచి జిల్లాలో శంఖారావం బహిరంగ సభలు మొదలయ్యాయి. తొలిరోజు పాలకొండ, కురుపాం నియోజకవర్గం గరుగుబిల్లి మండలం ఎర్రన్న గుడి వద్ద, 14న రెండో రోజు పార్వతీపురం, సాలూరులో నిర్వహించిన సభలకు భారీగా జనం హాజరయ్యారు. లోకేశ్ ప్రసంగాలకు విశేష స్పందన లభించింది. స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు చేస్తున్న అక్రమాలు, దందాలను ఎండగడుతున్నప్పుడు ప్రజలు చప్పట్లతో మద్దతు తెలిపారు. వైసీపీ నాయకుల ఇసుక దందాలు, మట్టి, మద్యం, భూ దందాలు ఆయన ఎండగట్టిన తీరు ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ఇలా లోకేశ్ పర్యటన జిల్లాలోని టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

ఇంత దారుణమా?

- రాప్తాడులో 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ మూకల దాడిని ఖండించిన జర్నలిస్టులు
- జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు
- అధికారులకు వినతిపత్రాలు అందజేత
- సర్కారు తీరుపై మండిపాటు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

పార్వతీపురం, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా రాప్తాడులో వైసీపీ 'సిద్ధం' సభలో 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై ఆ పార్టీ మూకలు జరిపిన దాడిని జర్నలిస్టు సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వైసీపీ సర్కారు తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుపై దాడి చేయడం తగదని మండిపడ్డారు. దీనికి బాధ్యులైన వైసీపీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం కలెక్టరేట్ ఎదుట ఏపీయూడబ్ల్యూజే తదితర సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయులు ధర్నా చేశారు. ఈ ప్రభుత్వ కాలంలో జర్నలిస్టులకు రక్షణ లేకుండాపోయిందన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి సభలో 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్‌పై దాడికి పాల్పడటం నిరంకుశత్వానికి ప్రత్యక్ష నిదర్శనమని తెలిపారు. 'సిద్ధం సభ వద్ద ఫొటోలు తీయడం నిషిద్ధమా? నేరమా? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడం దారుణమన్నారు. జర్నలిస్టులపై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న సర్కారు వైఖరిని ప్రతిఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. జాతీయస్థాయి మీడియా సంస్థల ప్రతినిధులు కూడా ఈ దాడిని ఖండించాలన్నారు. అవసరమనుకుంటే ఏపీలో వైసీపీ ప్రభుత్వం, ఆ పార్టీ కార్యక్రమాలు కవరేజ్‌ను బహిష్కరిష్కరించాలని కోరారు. అనంతరం 'స్పందన'లో కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. అక్కడి నుంచి వారంతా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని వినతపత్రం అందజేశారు. ఈ నిరసనలో ఏపీయూడబ్ల్యూజే, జర్నలిస్టు సంఘం నాయకులు జి.శ్రీనివాసరావు, వి.దాలినాయుడు, పార్వతీపురం ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు డీఎస్ఆర్ పట్నాయక్, పార్వతీపురం మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

- జిల్లాలోని సాలూరు, పాలకొండ, గరుగుబిల్లి, పాచిపెంట, సీతానగరం, మక్కువ తదితర మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాల వద్ద కూడా జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్‌చేశారు. అనంతరం ఆయా మండలాల తహసీల్దార్లతో పాటు డీటీలకు వినతిపత్రాలు అందించారు.

3న పల్స్‌పోలియో

- విజయవంతం చేయండి: డీఎంహెచ్‌వో

పార్వతీపురం, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వచ్చేనెల 3న నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో బి.జగన్నాథరావు కోరారు. సోమవారం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో వైద్యాధికారులు, ఆరోగ్యపర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 98,991 మంది ఐదేళ్లలోపు పిల్లలకు 905 పోలియో బూత్ కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. బడి బయట ఉండే పిల్లలు, బస్టాండ్, రైల్వేస్టేషన్లలో 17 ట్రాన్సిట్ కేంద్రాలు, ప్రయాణాల్లో ఉండే చిన్నారులకు కూడా చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం 41 మొబైల్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎస్ఎంవో జోడ్ జోషువా పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వైద్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో డీఐవో నారాయణరావు, ఆర్‌బీఎస్‌కే అధికారి డి.భాస్కరరావు, డీఎంవో టి.జగన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో శివకుమార్, ఎఫ్‌డీపీ ప్రోగ్రాం అధికారి వినోద్, ఎస్‌వో శంకర్, డెమోలు యోగీశ్వరరెడ్డి, సన్యాసిరావు, సూపర్‌వైజర్ జయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో జగన్నాథరావు

మా గ్రామానికి వద్దు

- పార్వతీపురం నుంచి కొంకిడవరానికి డంపింగ్‌యార్డ్ తరలించొద్దు
- కలెక్టరేట్ ఎదుట గ్రామస్థుల ఆందోళన

బెలగాం, ఫిబ్రవరి 19: పార్వతీపురం శివారులో ఉన్న డంపింగ్‌యార్డ్‌ను తమ గ్రామ సమీపంలోకి తరలించేందుకు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని గరుగుబిల్లి మండలం కొంకిడవరానికి చెందిన గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద వారు నిరసన కార్యక్రమం నిర్వహించారు. డంపింగ్ యార్డు తరలించేందుకు గాను ఇటీవల మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే జోగారావు తమ గ్రామ సమీపంలో స్థలం పరిశీలించడం ఎంతవరకు సమంజసమని సర్పంచ్ అప్పలనాయుడు ప్రశ్నించారు. తక్షణమే ఆ ప్రయత్నాలు విరమించుకోవాలన్నారు. ఇప్పటికే తమ గ్రామానికి సమీపంలో ఉన్న క్వారీలతో వచ్చే దుమ్ము, ధూళి వల్ల గ్రామస్థులంతా అనారోగ్యానికి గురవుతున్నారని, పంటలు కూడా దెబ్బతింటున్నా యని తెలిపారు. డంపింగ్ యార్డు తరలిస్తే.. తమ సమ స్యలు రెట్టింపవుతా యని చెప్పారు. కొంకిడవరం, శివరామపురం, సీతారామపురం మూడు గ్రామాలకు రహదారైన ప్రాంతంలో డంపింగ్‌యార్డు తరలించాలనుకోవడం తగదన్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ఎందుకు నోరు మెదపడం లేదో అర్థం కావడం లేదన్నారు. డంపింగ్ యార్డు తరలించే ప్రయత్నాలు ఆపకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు.



నిరసన తెలుపుతున్న కొంకిడవరం గ్రామస్థులు

ఎన్నికలకు సంసిద్ధం: ఆర్డీవో



సమావేశంలో మాట్లాడుతున్న పాలకొండ ఆర్డీవో

జియ్యమ్మవలస / కురుపాం, ఫిబ్రవరి 19 : జిల్లాలో మరికొద్ది నెలల్లో జరగనున్న సాధారణ ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పాలకొండ ఆర్డీవో వీవీ రమణ తెలిపారు. సోమవారం కురుపాం తహసీల్దార్ కార్యాలయంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కొమరాడ మండలాల తహసీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఎక్కడ నుంచైనా ఎటువంటి క్లయిమ్‌లు వచ్చినా యుద్ధప్రాతిపదికన దర్యాప్తు చేసి పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు ఏమీ లేవన్నారు. ఇప్పటికే ఆ ప్రక్రియ కూడా పూర్తి చేశామన్నారు. ఆ తరువాత ఆయన కురుపాం తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకుల సందేహాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఐదు మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి వేళాయే..

- తోటపల్లిలో ఏర్పాట్లు పూర్తి



ఆలయ ప్రాంగణాన్ని చదును చేస్తున్న దృశ్యం

గరుగుబిల్లి, ఫిబ్రవరి 19 : ఉత్తరాంధ్రలో చినతిరుపతిగా ప్రసిద్ధిగాంచిన తోటపల్లి వేంకటేశ్వర, కోదండ రామస్వామి ఆలయాల్లో స్వామి వారి కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. శోభకృత్ నామ సంవత్సరం మాఘశుద్ధ భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఈ నెల 20న సాయంత్రం 5 గంటలకు కల్యాణ మహోత్సవం ప్రారంభమవుతుందని ఈవో వీవీ సూర్యనారాయణ తెలిపారు. ఈ నెల 19 నుంచి ప్రారంభమైన కల్యాణ మహోత్సవాలు ఈ నెల 24వ తేదీ వరకు నిర్వహించన్నుట్లు చెప్పారు. 24న పవిత్ర నాగావళి నదిలో చూర్ణోత్సవము, చక్రతీర్థ స్నానం అత్యంత వైభవంగా జరపనున్నట్లు వెల్లడించారు. స్వామివారి కల్యాణంలో పాల్గొనే భక్తులు విధిగా రూ. 500 చెల్లించాలని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరానున్న దృష్ట్యా ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

కదం తొక్కారు

- ఐటీడీఏల వద్ద కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల ధర్నా
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

పార్వతీపురం, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు కదంతొక్కారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినదించారు. ఈ మేరకు సోమవారం పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల ఎదుట భారీగా ధర్నా నిర్వహించారు. ఎండను సైతం లెక్క చేయకుండా నిరసన కార్యక్రమం చేపట్టారు. కొందరు చంటిబిడ్డలతో తరలివచ్చి.. సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒకానొక దశలో పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు, వారి మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఇంతలో ఏపీవో మురళీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో శివకుమార్ అక్కడకు చేరుకుని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లతో చర్చించారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించి ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ నిరసనలో సీఐటీయూ నాయకులు ఇందిర, సాంబమూర్తి, మన్మథరావు తదితరులు పాల్గొన్నారు. ● ఆశాలతో సమానంగా వేతనం ఇవ్వాలని సీతం పేట ఐటీడీఏ కార్యాలయం ఎదుట కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు ధర్నా చేశారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే 2,361 మంది కమ్యూ నిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలని, కనీస వేతనం రూ. పది వేలు చెల్లించా లని డిమాండ్ చేశారు. రూ.పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, సక్రమంగా వేతనాలు చెల్లించాలని, గిరిజన ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలను మెరుగు పర్చాలని నినాదాలు చేశారు. అనంతరం ఏపీవో రోసిరెడ్డి, ఐటీడీఏ ఉప వైద్యాధికారి విజయ పార్వతికి వినతి పత్రాలు అందించారు. ఈ ధర్నాలో సీఐటీయూ నాయకులు రమణారావు, అమ్మన్నాయుడు, ఆదివాసీ గిరిజన సంఘం నేతలు పాల్గొన్నారు.



పార్వతీపురం ఐటీడీఏ వద్ద ఆందోళన చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు



సీతంపేట ఐటీడీఏ కార్యాలయం వద్ద..

బకాయిలు చెల్లించాలి



మా సమస్యలపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించాలి. బకాయి పడిన వేతనాలను చెల్లించాలి. జీతాలు పెంచి.. రెగ్యులర్‌గా చెల్లించాలి. యూనిఫారాలు అందించాలి.

-శిరీష, కమ్యూనిటీ హెల్త్ వర్కర్, శిఖరపాయ్

ప్రతినెలా ఇవ్వకపోతే ఎలా?



ప్రతి నెలా జీతం ఇవ్వకపోతే ఎలా? మేము ఎలా బతకాలి.. చిరుద్యోగులపై సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు. రెగ్యులర్‌గా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.

- బుజ్జి, కమ్యూనిటీ హెల్త్ వర్కర్, పులిపిరి

టీడీపీ హయాంలోనే అభివృద్ధి

విజయనగరం రూరల్, ఫిబ్రవరి 19: టీడీపీ హయాంలోనే విజయనగరం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఆ పార్టీ ఇన్‌చార్జి అదితి గజపతిరాజు చెప్పారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నగరంలోని 12 రోడ్లు, ప్రధాన కూడళ్ల అభివృద్ధి టీడీపీ హయాంలోనే పూర్తి చేశామని చెప్పారు. ఈలోగా ఎన్నికలు రావడంతో కొన్ని మిగిలిపోయాయని అన్నారు. నాలుగేళ్ల పది నెలల కాలంలో వైసీపీ నాయకులు కేవలం 4 రోడ్లు మాత్రమే పూర్తి చేయగలిగారన్నారు. టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీకే ఓటు వేయనున్నారని, ఫ్యాన్ రెక్కలు విరగడం ఖాయమని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారు బాబు, బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, వేచలపు శ్రీను తదితరులు పాల్గొన్నారు. ●**రాజాం:** మరో 50 రోజుల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు. సోమవారం రాత్రి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల స మా వేశంలో ఆయన వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుప డ్డారు. ఓటమి భయంతో 77 మందిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మడతే శారన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలు సన్నారు. జగన్‌కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హత లేదన్నారు. కార్యక్ర మంలో పట్టణ పార్టీ అద్యక్షుడు నంది సూర్యప్రకాష్‌రావు, కిమిడి అశోక్‌కుమార్ గురవాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, వంగా వెంకటరావు, దూబ ధర్మారావు, మరిపి జగన్‌మోహన్, టంకాల నాగరాజు తదితరులు పాల్గొ న్నారు. ● సిద్ధం పేరుతో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, ఆర్టీసీ బస్సులను కూడా సమావేశాలకు తరలించి ప్రయాణికులకు నర కం చూపిస్తున్నారని కోండ్రు విమర్శించారు. సోమవారం శ్యాంపురం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేగిడి మండల టీడీపీ నాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ నిజంగా విజయవంతం అయి ఉంటే వైసీపీ రౌడీలు ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్‌పై ఎందుకు దాడి చేస్తారని కోండ్రు ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపించకపోతే రాష్ట్రం పూర్తిగా నశనం అవ్వడమే కాకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కిమిడి అశోక్‌కు మార్, దూబ ధర్మారావు, మంతిన ఉషారాణి, కర్నేన మహేష్, మజ్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదితి


మాట్లాడుతున్న కోండ్రు మురళి

అవకతవకలకు పాల్పడితే చర్యలు

రామభద్రపురం: ఉపాధి పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీవో జి.త్రినాథరావు హెచ్చరించారు. ముచ్చర్లవలసలో ఉపాధి పనులను ఆయన సోమవారం పరిశీలించారు. గైర్హాజరైన వారి పేర్లను మస్తర్లలో వేయవద్దని సూచించారు. ఉపాధి కూలీలు రెండు పూటలా పనులు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఫీల్డ్ అసిస్టెంట్ సత్యవతి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

'నమస్తే'తో ఎంతో ఉపయోగం

విజయనగరం రింగురోడ్డు: పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రత, జీవన విధానం మెరుగుకు 'నమస్తే' కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు అన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో 'నమస్తే' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టిక్ క్లీనర్స్, వాహన యజమానుల వద్ద పనిచేసే సిబ్బంది వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 'నమస్తే' కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు. ప్రజారోగ్య అధికారి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులుబాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు చింతలపాలెంలో సాహిత్య గోష్ఠి

కొత్తవలస: మండలంలోని చింతలపాలెం గ్రామంలో నున్న చిట్టిపాప తీర్థం సందర్భంగా గ్రామంలో సాహిత్య గోష్ఠిని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు లెఇపారు. ప్రతి సంవత్సరం భాష్మ ఏకాదశమి సందర్భంగా గ్రామంలో తీర్థం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో బాగంగా మంగళవారం ఉదయం 11 గంటల నుంచి ప్రముఖ సాహితీ వేత్త బులుసు అపర్ణ ఆధ్వర్యంలో మహాభారతంలోని వివిధ ఘట్టాలపై సాహిత్య గోష్ఠిని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

గ్రామాల్లో జలజీవన్ మిషన్ పనులు

లక్కవరపుకోట: మండలంలోని కోనమసివానిపాలెం, కల్లేపల్లి పంచాయతీ పూడివానిపాలెం గ్రామాల్లో సోమవారం ఇంటింటికీ కుళాయి పనులు ప్రారంభమయ్యాయి. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలస్థాయి అధికారులు జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా పనులు ప్రారంభించారు. అంతకుముందు రేగ గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, వెల్నెస్ కేంద్రాలను ప్రారంభించారు. ఎంపీపీతో పాటు జక్కాన సింహాద్రప్పుడు, కల్లేపల్లి సర్పంచ్ జి.ము సలినాయుడు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో పై సమీక్ష

కొత్తవలస: మార్చి మొదటి ఆదివారం నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమానికి సంబంధించి సోమవారం కొత్తవలస పీహెచ్‌సీలో వైద్యాధికారి సీతల్‌వర్మ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీ పరిధిలో గల 25 బూత్‌లలో అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 5 సంవత్సరాలలోపు గల 4 వేల 27 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కిత్తన్నపేటలో పశువైద్య శిబిరం

లక్కవరపుకోట: మండలంలోని కిత్తన్నపేట గ్రామంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. మండల పశువైద్యాధికారి కే.గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 60 పశువులకు వివిధ తనిఖీలు నిర్వహించారు. చూడు తనిఖీలతోపాటు గర్భకోశ వ్యాధి తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వేసవి పశుగ్రాసంపై రైతులు శ్రద్ధ వహించాలని గాయత్రి సూచించారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల సాయం

శృంగవరపుకోట: శృంగవరపుకోట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులు ఈ పాఠశాల అభివృద్ధికి రూ.50వేల ఆర్థిక సాయం చేశారు. ఈ మొత్తాన్ని ప్రధానోపాధ్యాయురాలు టి.విజయలక్ష్మికి అందించారు. శనివారం పాఠశాలకు వచ్చిన పూర్వ విద్యార్థులు కాకినాడలో పనిచేస్తున్న డాక్టర్ కృష్ణకుమారి, రిటైర్డ్ హెచ్ఎం కె.లలిత కుమారి, వి.సీతారత్నం, ఎం.శారద, పి.శ్రీకళ, వి.సీత, జి.చంద్రవేణి, కె.భారతి, పి.కళావతి, అనంతలక్ష్మి తదితరులు పాఠశాలతో తమకు గల అనుబంధాన్ని వివరించారు. వీరందరినీ ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సత్కరించారు.

స్థలం కేటాయించాలి

రాజాం రూరల్: విశ్రాంత సైనికోద్యోగుల సంక్షేమ సంఘ కార్యాలయం నిర్మాణం కోసం రాజాంలో స్థలం కేటాయించాలని రిటైర్డ్ సైనికోద్యోగులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను రాజాంలో సోమవారం కోరారు. ఆ సంఘ అధ్యక్షుడు నాయక్ ఎన్.సురేష్ ఆధ్వర్యంలో నాయక్ ఉమామహేశ్వరరావు, నాయక్ డి.కుమార్‌రావు, హవాల్దార్ కె.సుధీర్, అప్పలరాజు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని, రాజాం మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్ స్థలం కేటాయించేందుకు అవకాశాలు పరిశీలించాలని సూచించినట్లు తెలిపారు.

24 నుంచి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

కొత్తవలస: కంటకాపల్లి పంచాయతీ పరిధిలోనున్న శారదా కర్మాగారం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్టు కర్మాగార ప్రతినిధులు శంకర్, సంతోష్‌లు తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 24 నుంచి 26 వరకు కొత్తవలస హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్టు వెల్లడించారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.1.25లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.60 వేలు, తృతీయ బహుమతిగా రూ.25 వేల నగదు అందజేస్తామని చెప్పారు. వివరాలకు 94935 48330 నంబరులో సంప్రదించాలని సూచించారు.

దుస్తులు ఆరబెట్టుకోవడానికి స్థలం ఇవ్వండి

కలెక్టరేట్: దుస్తులు ఆరబెట్టుకోవడానికి స్థలం కేటాయించాలని వేపాడ మండలం బొద్దాం గ్రామనికి చెందిన రజకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పోరంబోకు స్థలంలో బట్టలు ఆరబెట్టుకుని జీవనం సాగిస్తున్నాం. అయితే ఈ స్థలంను వేరే వ్యక్తులకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ స్థలం తమకు కేటాయించాలని పైడి మాంబ రజక సంఘ నాయకులు డిమాండ్ చేశారు.

భూములకు రక్షణ కల్పించండి

రామభద్రపురం: కొట్టక్కి గ్రామంలో మంజూరు చేసిన డీపట్టా భూములకు రక్షణ కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ ఆకుల సులోచనారాణికి వినతిపత్రం అందించారు. కొన్నేళ్లుగా తమ భూములు కబ్జాకు గురవుతున్నాయని... అడ్డుకున్న తమపై దాడులు చేస్తున్నారని తెలిపారు. సాలూరుకు చెందిన కొంతమంది భూస్వాములు తమ భూములపై కన్నేసి డిపట్టా భూములు కబ్జా చేస్తున్నారని ఆమె దృష్టికి తెచ్చారు. వీటిని అరికట్టాలని కోరారు. డిపట్టా భూములను తాను వచ్చి పరిశీలిస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు. డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు, సీపీఐ నాయకులు లెంక లక్ష్మి పాల్గొన్నారు.

స్పందనకు 182 వినతులు

● స్వీకరించిన కలెక్టర్ నాగలక్ష్మి

కలెక్టరేట్: కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ సమస్యలపై 182 వినతులు వచ్చాయి. వీటిని కలెక్టర్ నాగలక్ష్మి, డీఆర్‌వో అనిత, డిప్యూటీ కలెక్టర్లు సుమబాల, మురళి కృష్ణ, సీపీవో బాలాజీ స్వీకరించారు. రెవెన్యూ శాఖ సమస్యలపై 129, డీఆర్‌డీఏకు సంబంధించి 11, గ్రామ వార్డు సచివాలయం శాఖకు 12, జిల్లా పంచాయతీ విభాగానికి 7, గృహ నిర్మాణానికి 7, జిల్లా ఆసుపత్రులకు సంబంధించి 3, ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 3 వినతులు, మున్సిపల్ శాఖకు 10 చొప్పున వినతులు అందాయి. భూ సమస్యలపై అధికంగా వినతులు అందినట్టు అధికారులు తెలిపారు. ● పూసపాటిరేగ మండలంలోని చోడమ్మ అగ్రహారం గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 100 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఆయా భూమిలో విద్యుత్ లైన్లు వేసి వ్యవసాయ కనెక్షన్లు వేసుకుని మామిడి, జీడి మామిడి మొక్కలు వేసి సాగు చేస్తున్నారు. డి.పట్టా భూములను కొనుగోలు చేసి ప్రైవేటు వ్యక్తులకు ఎకరా రూ.20 లక్షలకు విక్రయించడానికి అగ్రిమెంట్ చేసుకున్న అదే మండలం పోరాం గ్రామానికి చెందిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు. అదే గ్రామ పరిధిలో సర్వే నెంబరు 1-5లో సుమారు 20 ఎకరాలు, సర్వే నెంబరు 1-3లో 19 సెంట్లు, సర్వే నెంబరు 1-2లో 44 సెంట్ల భూమిని ఆక్రమించేశారు. దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గ్రామానికి చెందిన నిరుపేదలకు పంపిణీ చేయాలని చోడమ్మ అగ్రహారం గ్రామ మాజీ సర్పంచ్ నల్ల అప్పలరాజుతో పాటు పలువురు రైతులు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ● విజయనగరం పట్టణంలోని వీటీ అగ్రహారంలో ఉన్న జ్యూట్ మిల్లు మూత పడింది. ఆ కంపెనీ నమ్ముకుని వేలాది మందికి ఉపాధి లేక రోడ్డున పడ్డారు. అయితే ఆయా కంపెనీకి ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఇక్కడ ఏదైనా ప్రభుత్వ భవనం నిర్మాణాలకు వినియోగించాలని జనసేన నాయకులు రౌతు సతీష్ కుమార్ మొర పెట్టుకున్నారు.

● విజయనగరం పట్టణంలోని రింగురోడ్డు పరిధిలో అనధికారికంగా షాపులు నిర్మాణం జరుగుతున్నాయి. గత కొద్ది కాలం నుంచి రింగు రోడ్డు పరిధిలో పక్కాగా షాపులు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇలా అక్రమంగా షాపులు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. అభివృద్ధి చెందిన ఈ ప్రాంతంలో అక్రమంగా షాపులు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఇబ్బంది పడను న్నారు. వెంటనే దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విజయనగరం నియోజకవర్గానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఐవీపీ రాజు, కనకల మురళీ మోహన్ తదితరులు విన్నవించుకున్నారు.


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్


కలెక్టరేట్: చోడమ్మ అగ్రహారం గ్రామస్థుల నిరసన

ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటాం

● 'స్పందన'లో అదనపు ఎస్పీ ఆష్మాపరహీన్

విజయనగరం క్రైం, ఫిబ్రవరి 19: ఉద్యోగాలు ఇస్తామంటూ మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆష్మాపరహీన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమంలో 33 ఫిర్యాదులు స్వీకరించారు. ● నగరానికి చెందిన కొంతమంది వ్యక్తులకు అంగన్‌వాడీ ట్రైనర్స్, సూపర్‌వైజర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నెల్లూరుకు చెందిన వ్యక్తి రూ.15 లక్షలు తీసుకున్నారని, నేటి వరకూ ఎటువంటి ఉద్యోగాలు ఇవ్వలేదని, న్యాయం చేయాలని విజయనగరానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. ● తన ప్రాంతానికి చెందిన వ్యక్తి స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీలో ఉద్యోగం కల్పిస్తానని నమ్మించి తన నుంచి రూ. 1.60లక్షలు తీసుకుని నేటి వరకూ ఎటువంటి ఉద్యోగం ఇవ్వలేదని, డబ్బులు కూడా తిరిగి చెల్లించలేదని, న్యాయం చేయాలని డెంకాడ మండలం చింతలవలసకు చెందిన వ్యక్తి కోరారు. ● విశాఖపట్టణానికి చెందిన కొంత మంది క్వారీలో భాగస్వామ్యం కావాలని బలవంతంగా తన లైసెన్సు, ఇతర పత్రాలు తీసుకుని బెదిరింపులకు పాల్ప డుతున్నారని, న్యాయం చే యాలని ఎల్.కోట మండలం కళ్లంపూడి గ్రామానికి చెందిన వ్యక్తి కోరారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదిక అందించాలని సంబంధిత పోలీసు అధికారులను ఏఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ వీరకుమార్, సీఐ మురళి, ఎస్ఐ ప్రభావతి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఫిర్యాదుదారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఏఎస్పీ అష్మా పరహీన్

అవగాహన సదస్సులతో ప్రమాదాల నివారణ

● రవాణా శాఖ ఉప కమిషనర్ రవీంద్రనాథ్

విజయనగరం క్రైం, ఫిబ్రవరి 19: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన సదస్సులు నిర్వహించి.. ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తున్నాయని రవాణా శాఖ ఉప కమిషనర్ జీఆర్ రవీంద్రనాథ్ అన్నారు. 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ నెల రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల్లో వాహన చోద కులకు అవగాహన కల్పించామన్నారు. సీటు బెల్టు, హెల్మెట్ ధరించాలని, అతి వేగంగా వాహనాలు నడపకూడదని సూచించామన్నారు. ఇన్‌చార్జి ఆర్‌టీవో ఎస్.రమేష్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఏవీ రమణ, యు.దుర్గాప్రసాద్, కె. రవిశంకర్‌ప్రసాద్, ఎంవీఐ ఐశ్వర్యలక్ష్మి, పరిపాలనాధికారి ఎం.లత, కార్యాలయ సిబ్బంది, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.


డీటీసీ రవీంద్రనాథ్‌ని సత్కరిస్తున్న ఇన్‌చార్జి ఆర్‌టీవో రమేష్

గ్రీన్ అంబాసిడర్లకు బకాయిలు చెల్లించండి

బాడంగి, ఫిబ్రవరి 19: గ్రీన్ అంబాసిడర్లకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ నెల 22వ తేదీలోగా జీతాలు చెల్లించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని సీఐటీయూ నాయకులు ఎ.సురేష్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తుంటే స్థానిక జెడ్పీటీసీ పెద్దింటి రామారావు వచ్చి దుర్భాషలాడారని సురేష్ విలేకరులకు తెలిపారు. వారిని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ విషయమై జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడులకు ఫిర్యాదు చేస్తామన్నారు. చర్యలు చేపట్టకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



బాడంగి ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న గ్రీన్‌అంబాసిడర్లు

పేదలకు దుస్తుల పంపిణీ

శృంగవరపుకోట రూరల్, ఫిబ్రవరి 19: తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి.. పటిష్ఠతకు రాయవరపు అప్పలనాయుడు మాస్టారు చేసిన సేవలు మరువలేనివని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ అన్నారు. సోమవారం అలుగుబిల్లి గ్రామంలో టీడీపీ విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అప్పలనాయుడు మాస్టారి వర్ధంతిని నిర్వహించారు. 500 మందికి వస్త్రదానం చేశారు. టీడీపీ విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, వివిధ మండలాల టీడీపీ నాయకులు, మండల పార్టీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నేటి నుంచి నిరసన దీక్షలు

● జిందాల్ భూ నిర్వాసితుల స్పష్టీకరణ

శృంగవరపుకోట రూరల్, ఫిబ్రవరి 19: తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని... త్వరలో ఏర్పాటు చేయబోయే ఎంఎస్ఎంఈ పార్క్‌లో ఉపాధి కల్పించాలని కోరుతూ మంగళవారం ఉదయం నుంచి రిలే దీక్షలు ప్రారంభిస్తున్నట్లు కిల్తంపాలెం జిందాల్ కార్యాలయం వద్ద నిర్వాసితుల సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో వీరు సమావేశమై తమ కార్యాచరణను వెల్లడించారు. పరిశ్రమలు వస్తాయనే ఆశతో తాము భూములు ఇచ్చామన్నారు. నేటికి 15ఏళ్లుగా ఈ భూముల్లో ఎటువంటి పరిశ్రమ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కంపెనీ ఏర్పాటు సమయంలో షేర్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని తెలిపారు. త్వరలో ఈ ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం, కంపెనీ ప్రతినిధులు ప్రకటనలు చేశారని... అందులో తమకు ఉద్యోగాల కల్పనపై ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదన్నారు. కంపెనీ యాజమాన్యం తమ డిమాండ్లపై స్పష్టత ఇచ్చే వరకు ఈ దీక్షలు చేస్తామన్నారు.

ఘనంగా రామాలయ ప్రతిష్ఠ

వంగర: దేవకివాడలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రతిష్ఠా మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు శ్రీనివాస శర్మ ప్రత్యేక హోమాలు చేశారు. ముందుగా సీతారామ విగ్రహాలను ఊరేగించారు. అనంతరం అన్న సమారాధన చేశారు. వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

సంతపాలెం దళితులకు పనులు కల్పించాలి

కొత్తవలస: సంతపాలెం గ్రామంలోనున్న దళిత కుటుంబాలకు ఉపాధి హామీ పను లు కల్పించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షుడు గాడి అప్పారావు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. గ్రామంలో 50 వరకు దళిత కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. వారికి రెండు రోజులు మాత్రమే ఉపాధి పనులు చెప్పి తరువాత ఆపేశారన్నారు. గ్రామంలో తెలుగుదేశం, వైసీపీ నాయకుల విభేదాల కారణంగా తమకు పని చెప్పడం లేదన్నారు. తాము ఏ పార్టీకీ మద్దతు ఇవ్వడం లేదన్నారు.

వేణుగోపాలుని ఊరేగింపు

బొబ్బిలి: బొబ్బిలి పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీ రుక్మిణీ సత్యభామాసమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


స్వామివారి ఊరేగింపు దృశ్యం

విజినిగిరిలో ఉపనయనాలు

జామి: విజినిగిరి యోగాశ్రమంలో సోమవారం వంద మంది పిల్లలకు ఆశ్రమ ప్రతినిధులు శాస్త్రోక్తంగా ఉపనయనాలు నిర్వహించారు. వేదాభ్యాసానికి ముందుగా ఈ కార్యక్రమం చేస్తామని ఆశ్రమ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వృద్ధురాలి హత్య?

● మూలబొడ్డవర గిరిజన గ్రామంలో ఘటన

శృంగవరపుకోట రూరల్, ఫిబ్రవరి 19: ప్రశాంతంగా ఉండే మూలబొడ్డవర ప్రాంతంలో ఒక వృద్ధురాలు హత్యకు గురైంది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కందుల సోములమ్మ(60) మేకలు మేపుకుని జీవనం సాగిస్తోంది. కుటుంబ సభ్యులు ఉన్నప్పటికీ ఈమెకు పెళ్లికాకపోవడంతో గ్రామంలో వేరుగా ఒక ఇంటిలో ఉంటోంది. ఈ క్రమంలో ఆదివారం మేకలు మేపుకుని వచ్చి తన దినసరి కార్యక్రమాలు పూర్తి చేసుకుని రాత్రి నిద్రపోయింది. సోమవారం తెల్లవారుజామున ఆమె ఎంతకీ నిద్రలేవకపోవడంతో స్థానికులు పరిశీలించగా ఆమె మృతిచెందినట్టు గుర్తించారు. ఆమె శరీరంపై పలు గాయాలు ఉన్నాయని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. సీఐ షణ్ముఖరావు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. వైద్యులతో పోస్టుమార్టం చేయించారు. అనుమానస్పదమృతిగా నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువకుడి అనుమానాస్పద మృతి

శృంగవరపుకోట రూరల్, ఫిబ్రవరి 19: యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన కె.రవితేజ (24) డిగ్రీ పూర్తిచేశాడు. గోస్తనీనది నుంచి ట్రైర్‌బండిపై ఇసుక సేకరించి గ్రామాల్లో విక్రయి స్తుంటాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి గ్రామ సమీపంలో ఉన్న శ్మశానంలో ఒక చెట్టుకు ఊరివేసుకుని మృతిచెందాడు. సోమవారం వేకువ జామున గుర్తించిన స్థానికులు సమాచారం అందించారు. మన స్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అనుమానస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.


రవితేజ (ఫైల్)

గడ్డివాములు దగ్ధం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 19: మండలంలోని ఎల్‌కేఎస్.పురం నుంచి గోల్జాం వెళ్లే మార్గంలోని పొలాల్లో ఉన్న రెండు ఎండుగడ్డి వాములు సోమవారం దగ్ధమయ్యాయి. ఎల్‌కేఎస్.పురానికి చెందిన టి.ఎర్నాయుడు, గొల్జాం గ్రామా నికి చెందిన టి.శ్రీరాములునా యుడుకు చెందిన రెండు గడ్డివాములు ప్రమాదవ శాత్తు దగ్ధమైనట్టు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. పశువుల కోసం నిల్వ ఉంచుకున్న రెండు గడ్డివాములు దగ్ధమైన ఇరు కుటుంబాలను లలితకుమారి పరామర్శించారు. ఈమె వెంట మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, సతీష్ తదితరులు ఉన్నారు.


ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న కోళ్ల

దిమ్మిడిజోలలో యువకుడి ఆత్మహత్య

భామిని: మండలంలోని దిమ్మిడిజోల గ్రామానికి చెందిన తాడేల ఏకాశి (20) సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు.. తల్లిదండ్రులు అప్పన్న, అనుసూయ పొలం పనులకు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఇంటివద్దే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఏకాశి కనిపించాడు. చుట్టు పక్కల వారు వచ్చి విగజీవిగా ఉన్న ఏకాశిని కిందకు దించారు. సమాచారం తెలుసుకొని బత్తిలి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని తల్లిదం డ్రుల వద్ద వాంగూల్మం సేకరించారు. కడుపునొప్పి తాళలేక ఉరివేసుకొని ఉండవచ్చని పోలీసులకు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ మేరకు ఏఎస్ఐ కాంతారావు కేసు నమోదు చేసి పంచనామాకు పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కోర్టు కాంప్లెక్స్ పనుల పరిశీలన

బొబ్బిలి, ఫిబ్రవరి 19: బొబ్బిలి కోర్టు కాంప్లెక్స్ శంకుస్థాపన పనులను ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి బి.సాయి కల్యాణ చక్రవర్తి, న్యాయాధికారులు రసీద్ బాషా, దామోదర్‌లు సోమవారం పరిశీలించారు. ఈ నెల 24 న బొబ్బిలిలో సుప్రీం కోర్టు జడ్జి పమిడి ఘంటం శ్రీనరసింహ, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్, హైకోర్టు జడ్జిలు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, దుర్గా ప్రసాద్ తదితరులు పర్యటించనున్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్, జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ, కోర్టు మెజిస్ట్రేట్ రోహిణి రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంటి గోపాలకృష్ణ శర్మ పాల్గొన్నారు.


కోర్టు కాంప్లెక్స్ శంకుస్థాపన స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా న్యాయాధికారులు

లలిత కుమారిని విమర్శించే స్థాయి వైసీపీకి లేదు

జామి: టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదన్న విషయం తెలుసుకోవాలని మండల టీడీపీ కార్యదర్శి వర్రి రమణ, తెలుగు యువత అధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్ తదితరులు అన్నారు. సోమవారం సాయంత్రం జామిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. లలిత కుమారి అవినీతి చేసిందని చెబుతున్న నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మరోసారి తమ నాయకురాలిపై అవాస్తవాలు మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు.


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

బాధిత కుటుంబాలకు సాయం

కొత్తవలస: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన వారి కుటుంబాలను ఎస్.కోట టీడీపీ ఇన్‌చార్జి కోళ్ల లలిత కుమారి సోమవారం పరామర్శించారు. వారి కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇటీవల కొత్తవలసకు చెందిన పిన్నింటి లక్ష్మి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అదే ప్రమాదంలో బత్తిన శ్రీను కాలు విరిగి ఇంటి వద్దనే ఉంటున్నారు. ఈ రెండు కుటుంబాలను పరామర్శించి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

మిమ్స్ ఉద్యోగుల తొలగింపు దుర్మార్గం

బాడంగి, ఫిబ్రవరి 19: మిమ్స్ ఉద్యోగులను తొలగించడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా నాయకులు ఎ.సురేష్ అన్నారు. మిమ్స్ ఉద్యోగులకు మద్దతుగా సోమవారం బాడంగి సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలు పెంచాలని మిమ్స్ ఉద్యోగులు పోరాటం చేస్తే యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం అన్యాయమన్నారు. క్రమశిక్షణ చర్యల పేరుతో ఇద్దరిని తొలగించడం అన్యాయమన్నారు.

● **రామభద్రపురం:** కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు బలసా శ్రీను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం కాంట్రాక్టు ఉద్యోగులకు మద్దతుగా రాస్తారోకో నిర్వహించారు. మిమ్స్ ఉద్యోగులు సమ్మెకు దిగి 19 రోజులు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మిమ్స్ ఉద్యోగుల ప్రతినిధులు రాంబార్కి రామకృష్ణ, నాగరాజు, జనార్దన పాల్గొన్నారు. ● **కలెక్టరేట్:** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ మిమ్స్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద 24 గంటలు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు కె.సురేష్, టివి రమణ మాట్లాడుతూ 19 రోజులగా మిమ్స్ ఉద్యోగులు ఆందోళన చేస్తున్న యాజమాన్యాం పట్టించుకోలేదన్నారు. ఈ నిరసన కార్యక్రమం రాత్రి వరకూ కొనసాగించారు. సంఘ నాయకులు తదితరులు ఉన్నారు. ● **బొబ్బిలి:** మిమ్స్ ఉద్యోగులను తొలగించడం దుర్మార్గమంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చర్చి సెంటరులో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పి.శంకరరావు మాట్లాడుతూ వేతనాలు పెంచాలని మిమ్స్ ఉద్యోగులు పోరాటం చేస్తే... యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం అన్యాయమన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మణికుమార్, రైతు సంఘం నాయకుడు గోపాలం తదితరులు పాల్గొన్నారు.



బాడంగిలో..



రామభద్రపురంలో..



బొబ్బిలిలో..

ఉద్యోగులకు మేం వ్యతిరేకం కాదు

మిమ్స్ యాజమాన్యం స్పష్టీకరణ

నెల్లిమర్ల, ఫిబ్రవరి 19: మిమ్స్‌లో యూనియన్‌కు, ఉద్యోగులకు తాము వ్యతిరేకం కాదని, కేవలం బయటి నాయకత్వాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని మిమ్స్ యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. సమస్యలు ఏమైనా ఉంటే ఉద్యోగులు తమతో నేరుగా చర్చించవచ్చని, అలా కాకుండా బయటి వ్యక్తుల ప్రమేయంతో వారి మాటల గారడీలో పడి ఎటువంటి నోటీసు లేకుండా గత 19 రోజులుగా మెరుపు సమ్మెలో పాల్గొని ఆసుపత్రి అత్యవసర సర్వీసులకు విఘాతం కలిగించడం ఎంతవరకు సమంజసమని యాజమాన్యం ఆ ప్రకటనలో ప్రశ్నించింది. కోవిడ్ తరువాత ఉద్యోగులతో అప్రకటిత సమ్మెలు చేయించి కొంతమంది ఉద్యోగాలు కోల్పోవడానికి కారుకుడైన వ్యక్తికి మిమ్స్ ఉద్యోగులంతా 2020లోనే తిలోదకాలు పలికారని యాజమాన్యం తెలిపింది. ఆ తరువాత మిమ్స్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్, మిమ్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ యూనియన్ 2021 సెప్టెంబరు 7వ తేదీన ఉద్యోగుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని డీఏతో కూడిన ఐదుశాతం వేతన ఒప్పందాన్ని యాజమాన్యంతో చేసుకుందని తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం 2021 ఆగష్టు 1వ తేదీ నుంచి ఏటా డీఏతో కూడిన 5 శాతం వేతనం అమలవుతోందని యాజమాన్యం వెల్లడించింది. కనీస వేతనాల చట్టం ప్రకారం డీఏ కూడా అమలువుతుందని యాజమాన్యం తెలిపింది. మిమ్స్ ఉద్యోగులు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి విధులకు హాజరవ్వాలని యాజమాన్యం కోరింది.

వేతనదారుల సంఖ్య పెంచాలి: ఎంపీడీవో

గరుగుబిల్లి: ఉపాధి పనులు నిర్వ హణకు వేతనదారుల సంఖ్య పెంచ కుంటే చర్యలు తప్పవని ఎంపీడీవో పైల సూర్యనారాయణ హెచ్చరించా రు. సోమవారం మండలంలోని రావు పల్లిలో ఉపాధి పనులను పరిశీలిం చారు. ఈసందర్భంగా పనులు నిర్వ హించేప్రాంతంలో వేతనదారుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు.

దివ్యాంగుల సమస్యలపై వినతి

సాలూరు: పట్ట ణంలోని దివ్యాంగులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జిల్లేళ్ల సీతారాం సమస్యలపై తహసీల్దార్‌కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే దర ఖాస్తులపై సంబంధితఅధికారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వివరాలు తెలు సుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఇన్‌చార్జి జేసీ సి.విష్ణుచరణ్, ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవనాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలతతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలపై 167 వినతులు అందించారు. కార్యక్రమంలో బి.జగన్నాథం, సత్యనారాయణ, ప్రభాకరరా వు, పగడాలమ్మ, ఎస్.కృష్ణ పాల్గొన్నారు.

ఐటీడీఏ స్పందనకు 19 వినతులు

సీతంపేట: ఐటీ డీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం లో సోమవారం నిర్వ హించిన స్పందన కార్యక్రమానికి 19 వినతులు వచ్చినట్లు ఏపీవో రోసిరెడ్డి తెలి పారు. కార్యక మంలో ట్రైబల్‌వెల్ఫేర్ ఎగ్జిక్యూ టివ్ ఇంజినీర్ సింహాచలం, జీసీసీ డివిజనల్ మేనేజర్ సంధ్యా రాణి, రంగలక్ష్మి, విజయపార్వతి పాల్గొన్నారు.

మల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

సీతంపేట: మండలంలోని కుశిమి పంచాయతీ పరిధిలో కొండపై వెలిసిన మల్లమ్మతల్లి విగ్రహాన్ని సోమవారం ప్రతిష్ఠించారు.ఈ సందర్భంగా ఆదివాసీలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రతిఏటా కొండపై మల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు టీడీపీ అరకు పార్లమెంట్ కార్యదర్శి, సీతంపేట మాజీ ఎంపీపీ సవర మాలయ్య తెలిపారు.

స్కూల్ కాంప్లెక్స్ నిబంధనలు ఆచరించాలి

గుమ్మలక్ష్మీపురం: ఉపాధ్యాయులంతా స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాల నిబంధనలు ఆచరించి పూర్తిచేయాలని ఎంఈవో-1 బి.చంద్రశేఖర్ తెలిపారు. కొత్తగూడ, దుడ్డుకల్లులో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడారు.

నేడు ద్విచక్ర వాహనం వేలం

భామిని: బత్తిలి పోలీస్‌స్టేషన్‌లో సీజ్‌చేసిన ద్విచక్ర వాహనం పాలకొండ డీఎస్పీ కార్యాలయంలో సోమవారం వేలం వేస్తున్నట్లు ఏఎస్ఐ కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పాలకొండ కార్యాలయానికి వెళ్లి పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

తోటపల్లిలో ప్రత్యేక పూజలు ప్రారంభం

గరుగుబిల్లి: తోటపల్లిలోని వేంకటేశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయాల్లో సోమవారం పత్యేక పూజలు ప్రారంభమ య్యాయి. స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా స్వామివారికి, అమ్మవారికి దీక్షా వస్త్రాలు, పట్టు వస్త్రాలు, పూజా సామగ్రిని మేళ తాళాల నడుమ ఊరేగించి ఆలయ అర్చకులకు అప్పగించారు.కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో వీవీ సూర్యనారాయణ, ఛైర్మన్ ఎం.సత్యనారాయణ తెలిపారు.

కొండ ఉత్పత్తులతో లాభదాయం: ఏసీ

భామిని: కొండల్లో పండిన చీపుర్లు, పసుపు, జీడి తదితర ఉత్పత్తులతో లాభదాయకమని వెలుగు ఏరియాకోఆర్డినేటర్ గోపాలరావు తెలిపారు. సోమవారం బొడ్డగూడలో వెలుగు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజనులు, మహిళలకు శిక్షణ అందించారు. వెలుగు ఏపీవో భవానీ మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక ఇబ్బందులు తీరుతాయని చెప్పారు. ఉపాధి హామీ ఏపీవో తులసీదాస్ మాట్లాడుతూ కొండపోడు పట్టాలు వల్ల అదనంగా 50 రోజులు పనులు కల్పిస్తామని, తోటలు పెంపకం ద్వారా ఆదాయం పెరుగుతుందని చెప్పారు.

సికిల్‌సెల్ వ్యాధి ప్రచార వాహనాలు ప్రారంభం

పార్వతీపురం ఆంధ్రజ్యోతి: పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో సికిల్‌సెల్ వ్యాధిపై ప్రచార వాహనాలను సోమవారం ప్రారంభించారు. ఈవ్యాధిపై అవగాహన కల్పించడంతోపాటువ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు తదితర వాటిపై గిరిజనప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోనున్నారు. కార్యక్రమంలో ఏపీవో మురళీధర్, డీడీ రుక్మాంగయ్య, ఏఏవో ప్రసాద్, ఏవో నాగభూషణరావు, డిప్యూటీ కార్యాలయ సిబ్బంది వినోద్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఆలయ శిఖర ప్రతిష్ఠా మహోత్సవం

పాలకొండ: ఎన్.కె.రాజపురంలో వెలసిన కోదండరామస్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠోత్సవాన్ని మంగళవారం నుంచిఈ నెల 22 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఈమేరకు ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు సోమవారం ఒక ప్రకటన విడుదలచేశారు. 20న ఉదయం ఏడు గంటల నుంచి విఘ్నేశ్వర పూజతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 22వరకు ఉత్సవాలు కొనసాగుతాయని.. ఆ రోజు మధ్యాహ్నం అన్నసమారాధన చేయనున్నట్లు తెలిపారు.

ఢిల్లీ మార్చ్‌కు స్వల్ప విరామం

పాలకొండ: రైతు సంఘాలతో కేంద్రం కొత్త ప్రతిపాదన చేయడంతో రెండు రోజుల పాటు ఢిల్లీ మార్చ్‌కు విరామం ఇచ్చినట్టు అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు పేర్కొన్నారు. విలేకరులతో సోమవారం మాట్లాడారు. మంత్రుల బృందం నాయకులతో నాలుగో విడత చర్చలు జరిపారన్నారు. .

కంప్యూటర్ విద్య అవసరం

పాలకొండ: కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్యాంబాబు పేర్కొన్నారు.కళాశాలలో30 కంప్యూటర్లతో ప్రయోగశాలను సోమవారం ప్రారంభించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జయమణి, కో-ఆర్డినేటర్ రాజు, రూసా కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు, గణిత శాస్త్ర విభాగాధిపతి, కంప్యూటర్ ప్రయోగశాల కో-ఆర్డినేటర్ "రాఘవేంద్రనాయుడు, అధ్యాపకులు సి.హెచ్.కుమారి, జగన్మోహన్‌రావు, తిరుపతిరావు, రామారావు, జనార్దనరావు, ఉమాసౌమిత్‌రాజ్, జమ్మయ్య పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం' సద్వినియోగం చేసుకోవాలి

సీతానగరం: ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహో టి.జగన్‌మోహనరావు కోరారు. బూర్జలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగాం సోమవారం తనిఖీచేశారు. ఆరోగ్యతనిఖీలకు వచ్చిన దీర్ఘకాలిక రోగులు, గర్భిణులతో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య నివేదికలను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రభుతేజ, వైద్య సిబ్బంది నరసమ్మ, వెంకటేష్, 104 సిబ్బంది నవీన్ , రాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయాలు ప్రారంభం

సీతానగరం: పెదభోగిల పంచాయితీ పరిధిలో పెదభోగిల 1,2 రెండు సచివాలయాలు సోమవారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరరావు, ఎంఆర్వో వెంకటజనార్దన్, బురిడి కుసుమ, సూర్యనారాయణ, గౌరి, కిరణ్, బొంగు రాజు, బలగ శ్రీరాము, వెంకట అప్పలనాయుడు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో తనిఖీ

బెలగాం: పార్వతీపురంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డీవీజీ శంకరరావు సోమవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

వైద్యశిబిరం ఏర్పాటు చేయాలి

పార్వతీపురం ఆంధ్రజ్యోతి: మండలంలోని లిడికివలసలో తక్షణమే వైద్యశిబిరం ఏర్పాటుచేయాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్‌కుమార్, తాడంగి సాయిబాబు, చందు తదితరులు కోరారు. మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో ఐటీడీఏ పీవో విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ లిడికివలసలో ప్రతి ఇంటిలో జ్వరం, విరేచనాలు, ఇతర అనారోగ్య సమస్యలతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

జనసేన బలోపేతానికి కృషి చేయాలి

మక్కువ: జనసేన పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషిచేయాలని సాలూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గేదెల రిషివర్ధన్ కోరారు. మక్కువలో సోమవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

నేడు పోలమాంబ ఐదో వారం జాతర

మక్కువ: శంబర పోలమాంబ అమ్మవారి ఐదోవారం జాతర మంగళవారం జరుగనుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నరిసింహమూర్తి తెలిపారు.


పార్వతీపురంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న విజయచంద్ర


వీరఘట్టం: బాబు ష్యూరిటీలో కరపత్రాలు పంపిణీచేస్తున్న జయకృష్ణ


గుమ్మలక్ష్మీపురం:వంగరలో సూపర్‌సిక్స్ పథకాలపై వివరిస్తున్న జగదీశ్వరి

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

● జిల్లా వ్యాప్తంగా బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పార్టీ నాయకుల ప్రచారం

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం జిల్లాలో బాబూ ష్యూరిటీ భవిష్యత్‌కు గారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. అలాగే పలుచోట్ల నాయకులు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు.

సూపర్‌సిక్స్ పథకాలతో మేలు : జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం: సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలు మేలు జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆ పార్టీ కురుపాం నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి కోరారు. మండలంలోని వంగర, సందిగూడ, మర్రిగూడ, డోలుకోన గ్రామాల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ అంశాలను కరపత్రాల రూపంలో అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కత్రక వెంకటరావు, బుజ్జేశ్వరరావు, పాలూరు శ్రీనివాసరావు, నాగవేణు, రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సవాల్: సంధ్యారాణి

సాలూరు: రాష్ట్రంలో అభివృద్ధిపై చర్చకు వైసీపీ నాయకులకు దమ్ముందా అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు, సాలూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి సంధ్యారాణి ఒక ప్రకటనలో సోమవారం సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్‌కు రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. బూటకపు ప్రసంగాలు కాదు, దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని కోరారు. ఎవరి పాలన స్వర్ణయుగమో, ఎవరి పాలన రాతియుగమో తెల్చేద్దామని తెలిపారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్‌కు రాజకీయంగా చివరి చాన్స్ అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం అని పలికే అర్హత జగన్‌రెడ్డికి లేదని తెలిపారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్‌ప్లాన్ నిధులు ఇన్నోవా కార్లు,నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ,చంద్రన్న బీమా,అమరావతి, పోలవరం పది లక్షలకుపైగా ఉద్యోగాలు గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు.

జగన్ మోసాలు పనికిరావు: బూరాడ

గరుగుబిల్లి: రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోసాలు పనికి రావని అరకు బీసీసెల్ టీడీపీ అధ్యక్షుడు బూరాడ రామ్మోహనరావు తెలి పారు. సోమవారం గరుగుబిల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక్క దఫా అని చెప్పి ప్రజలను మోసగించిన సైకో ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు పలుకుతున్నారని విమర్శించారు. 99 శాతం హామీలు అమలు చేశామని చెప్పుకోవడం సిగ్గుగా ఉందన్నారు. నవరత్నాలు పేరుతో ప్రజలను మోసగించారని ఆరోపించారు. చంద్రబాబు హయా ంలో అమలుపర్చిన 130 సంక్షేమ పథకాలు రద్దు పర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు. జగన్ హయాంలో ఒక్కో కుటుం బంపై సుమారు రూ. 8 లక్షలు భారం మోపారన్నారు. నాసిరకం మద్యంతో సుమారు 30 వేల మంది ప్రాణాలు బలి తీసుకున్నారని ఆరోపించారు.జగన్‌రెడ్డి పేరు చెబితే హత్యలు, గొడ్డలి వేట్లు, దాడులు, సీఐడీ, ఈడీ కేసులే గురుకొస్తాయన్నారు. ప్రాజెక్టులు పూర్తికాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.

ఆక్రమణలు తప్ప అభివృద్ధి లేదు: మరడాన

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లాపరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ మరడాన తవిటినాయుడు తెలిపారు. సోమవారం ఉల్లిభద్రలో టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రజల ఆర్థిక స్థితిగతులను గమనించి ఆరు పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆక్రమణలు తప్ప అభివృద్ధి లేదని చెప్పారు. సైకో ముఖ్య మంత్రికి తగిన బుద్ధి చెప్పాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు ఎం.నారాయణస్వామి, టి.ఆనందరావు, శంకరరావు, పాల్గొన్నారు.

ఫ్యాన్ రెక్కలు విరగడం ఖాయం: జయకృష్ణ

వీరఘట్టం: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్‌రెక్కలు విరగడం ఖాయమని టీడీపీ పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ తెలిపారు.మండలంలోని కత్తులకవిటిలో విలేకరులతో మాట్లాడుతూ ఎవరిది అభివృద్ధి పాలనో, ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు అర్థమైందన్నారు. వైసీపీనాయకుల బూటకపు ప్రసంగాలు కట్టివేసి బహిరంగ చర్చకు సిద్ధంకావాలన్నారు.దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్‌కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

కత్తులకవిటిలో 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ'

వీరఘట్టం మండలంలోని కత్తులకవిటిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ మినీ మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ అంశాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాల రూపంలో అందించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కరేన్న అప్పలనాయుడు, అరకు పార్లమెంట్ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, వీరఘట్టం మండలాధ్యక్షుడు ఉదయాన ఉదయ్‌భాస్కర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరిశీర్ల వెంకటరమణ, తెలుగు యువత అధ్యక్షుడు మాచర్ల అనీల్, రౌతు కృష్ణమూర్తి, నాయకులు కొత్తవలస జగదీష్, రౌతు చిన్నంనాయుడు పాల్గొన్నరు.

వైసీపీని ఇంటికి పంపించండి: విజయచంద్ర

పార్వతీపురం ఆంధ్రజ్యోతి: వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర పిలుపునిచ్చారు. పట్టణంలోని కొత్తవలసలో బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కోలా మధుసూదనరావు, పార్టీ పట్టణాధ్యక్షుడు జి.రవికుమార్, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గొట్టాపు వెంకటనాయుడు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకూ మోసం

వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి పంపించేందుకు ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచం ద్ర తెలిపారు. సోమవారం పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నాయకుల బూటకపు ప్రసంగాలు కట్టివేసి బహిరంగ చర్చకు సిద్ధం కావాలన్నారు. అన్ని వర్గాలను మోసం చేసే జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్టీసీ, స్కూల్‌బస్సుల్లో తీసుకొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారని ఆరోపించారు. సభ నిజంగా సక్సెస్ అయి ఉంటే ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎందుకు దాడి చేశారని ప్రశ్నించారు.


గరుగుబిల్లి: ఉల్లిభద్రలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న నాయకులు


సాలూరు: సీఎస్‌డీటీ రంగారావుకు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు


మక్కువ: వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు


గరుగుబిల్లిలో వినతిపత్రం అందజేస్తున్న విలేకరులు

ఫొటోగ్రాఫర్‌పై దాడికి నిరసన

● జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు

● నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ నాయకులు దాడిచేయడాన్ని ఖండిస్తూ జిల్లావ్యాప్తంగా సోమవారం జర్నలిస్టులు, పలు సంఘాల, టీడీపీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ర్యాలీలు నిర్వహించి అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. తక్షణమే నిందితులపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్‌చేశారు.

-ఆంధ్రజ్యోతి బృందం


సీతానగరం: అధికారులకు వినతిపత్రం ఇస్తున్న విలేకరులు


పాచిపెంట: రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు


పాలకొండ: డీటీ బుచ్చియ్యకు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

అత్యాచారం కేసు సీబీఐకి అప్పగించాలి

● ఆదివాసీ మహాసంఘ్ అధ్యక్షుడు అప్పలస్వామి కద్రక

రాయగడ: చంద్రపూర్ సమితిలో ఆదివాసీ యువతి అత్యాచారం కేసు సీబీఐకి అప్పగించాలని ఆదివాసీ మహాసంఘ్ అధ్యక్షుడు అప్పలస్వామి కద్రక కోరారు. సోమవారం రాయగడ సమితి కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఆదివాసీలపై జరుగుతున్న హింసాత్మక దాడులకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలస్వామి మాట్లాడుతూ నానాటికి ఆదివాసీలపై హింసాత్మక దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.చంద్రపూర్ సమితిలో ఆదివాసీ యువతిపై కొందరు అత్యాచారం జరిపి హత్య చేసి 50 రోజులు కావస్తున్నా దోషులను పట్టుకోవడంలో పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.


ర్యాలీ నిర్వహిస్తున్న అప్పలస్వామి తదితరులు

బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

● బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానంద దీక్షిత్

రాయగడ: బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానంద దీక్షిత్ కోరారు. సమాజంలో బ్రాహ్మణులు అగ్రవర్ణాల వారిగా గుర్తింపు పొందినా, చాలామంది పేదరికంలో మగ్గిపోతున్నారనితెలిపారు.శనివారం రాయగడ యూజీ ఎంఐటీ కళాశాల సమావేశ హాలులో రాష్ట్ర బ్రాహ్మ ణ సమాజం 21వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలారాష్ట్రాలు బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాయన్నారు. ఇక్కడ బ్రాహ్మ ణులు కనీసం తమ పిల్లలను చదివించుకునే స్తోమత లేకుండా దుర్భ ర జీవితంతో గడుపుతున్నారన్నారు.త్వరలో భువనేశ్వర్‌లో మహాసభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా వార్షిక సంచికను ఆవిష్కరించారు. కార్యక్రమంలోబ్రాహ్మణ సంఘం రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు రంజ న్‌రథో, రాయగడ జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ పాడి, శ్రీకాకుళం , విశాఖ జిల్లాల సంఘం అధ్యక్షులు రమేష్‌చంద్ర సాహు, విజయకుమార్ అధికారి పాల్గొన్నారు.